క్లుప్తంగా

చిన్నారుల ఆరోగ్యంపై తస్మాత్

రేగిడి: చిన్నారుల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని రేగిడి పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ అసిరినాయుడు తెలిపారు. రేగిడి, ఉంగరాడమెట్ట, కేఎంవలస, చాటాయి వలస తదితర గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు వ్యాక్సిన్ వేసే కార్యక్రమాన్ని బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాల్లోని వైద్య సిబ్బందితో సేవలు పొందాలని కోరారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎం రాజేశ్వరి, సిబ్బంది అప్పారావు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆస్పత్రిలో పింఛన్ అందజేత


విశాఖపట్నం ఆస్పత్రిలో అనసూయకు పింఛన్ అందజేస్తున్న వలంటీర్ రాము

రేగిడి : మండలంలోని కందిశ గ్రామానికి చెందిన తలచెట్ల అనసూయ విశాఖపట్నం ఎల్‌బీ ప్రసాద్ ఐ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. బుధవారం గ్రామానికి చెందిన వలంటీర్ బోడి రాము విశాఖపట్నంలోని ఆస్పత్రికి వెళ్లి లబ్ధిదారులైన అనసూయకు వైఎస్సార్ ఆసరా పింఛన్ అందజేశారు. వలంటీర్‌ను పలువురు అభినందించారు.

ఎస్‌ఈబీ తనిఖీలు


ప్రయాణికుల లగేజీలను తనిఖీ చేస్తున్న ఎస్‌ఈబీ పోలీసులు


బొబ్బిలి: స్థానిక రైల్వేస్టేషన్‌లో ఎస్‌ఈబీ సీఐ ఆర్.జైభీమ్ ఆధ్వర్యంలో బుధవారం తనిఖీలు చేశారు. ఎవరైనా గంజాయి, ఇతర మత్తు పదార్థాలను రవాణా చేస్తున్నారా అని తెలుసుకునేందుకు పలువురి లగేజీలు తనిఖీ చేశారు. ఎస్‌ఈబీ సిబ్బంది పాల్గొన్నారు.

శ్మశాన వాటికకు రహదారి కోసం వినతి


తహసీల్దార్ కలిసిన పినపెంకిగదబవలస కొండదొరలు

బాడంగి: పినపెంకి వేగావతి నది ఒడ్డున గెడ్డ పోరంబోకు స్థలంలో గదబవలస గ్రామానికి చెందిన ఎస్టీలంతా శ్మశాన వాటిక ఏర్పాటు చేసుకున్నామని రహదారి సౌకర్యం కల్పించాలని ఆ గ్రామస్తులు తహసీల్దార్ రఫీజాన్‌కు బుధవారం విన్నవించారు. శ్మశానవాటిక లేక ఇబ్బందులు పడుతున్నామని, స్పందనలో జేసీకి విన్నవించుకున్నామని, ఇప్పటికైనా రహదారి సౌకర్యం కల్పించాలని కోరారు. తహసీల్దార్‌ను కలిసిన వారిలో గ్రామస్తులు వి.చినఅప్పలస్వామి, సతీష్, లక్ష్మి, రాజాన పద్మజ తదితరులు ఉన్నారు.

ఓటర్ల నమోదులో నిర్లక్ష్యం వద్దు


మాట్లాడుతున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి ఎం.సుధారాణి

వంగర: ఓటర్ల నమోదు ప్రక్రియలో సిబ్బంది ఎటువంటి నిర్లక్ష్యం వహించొద్దని రాజాం ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం.సుధారాణి అన్నారు. తహ సీల్దార్ కార్యాలయంలో బీఎల్‌ఓలతో ఆమె బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. స్వయంగా, ఆన్ లైన్‌లో తీసుకున్న ఫారం 6, ఫారం-7, ఫారం-8ఎల దరఖాస్తులు పరిశీలించి ఓటర్ల తుదిజా బితా సిద్ధం చేసేందుకు సహకరించాలన్నారు. సమావేశంలో తహసీల్దార్ డి.ఐజాక్, డీటీ బూరాడ సుందరరావు, ఆర్‌ఐ జామి మురళీ, బీఎల్‌ఓలు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

● అంబేడ్కర్ అడుగుజాడల్లో నడుద్దాం..

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అడుగు జాడల్లో నడిచి భారతదేశ ప్రజాస్వామ్య పరిరక్షణలో అందరం భాగస్వాములం అవుదామని పలువురు పేర్కొన్నారు. అంబేడ్కర్ వర్ధంతి పలుచోట్ల బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, పలు సంఘాల నేతలు మాట్లాడుతూ దేశంలో నేటి పౌరులకు హక్కుల కల్పన, బాధ్యతలు అంబేడ్కర్ కృషితోనే కల్పించబడ్డాయన్నారు. దీన్ని ప్రతి ఒక్కరూ గుర్తించి రాజ్యాంగ పరిరక్షణకు అంబేడ్కర్ అడుగుజాడల్లో నడవాల్సిన అవసరం ఉందన్నారు. – సాక్షి నెట్‌వర్క్


రాజాం సిటీ: బొద్దాంలో అంబేడ్కర్ వర్ధంతిలో పాల్గొన్న అంబేడ్కర్ యూత్ సభ్యులు


తెర్లాం: ఎంపీడీఓ కార్యాలయంలో అంబేడ్కర్ వర్ధంతి


సంతకవిటి: అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న విద్యాశాఖాధికారులు


బాడంగి: పూడివలసలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎస్సీ, ఎస్టీ జేఏసీ నేతలు


బొబ్బిలి: అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎస్‌ఐ చదలవాడ, మున్సిపల్ చైర్మన్ మురళీ కృష్ణారావు


రాజాం: వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులు


రేగిడి : ఉంగరాడమెట్ట వద్ద అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎస్సీ, ఎస్టీ టీఎఫ్ నేతలు


వంగరలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలు వేస్తున్న దృశ్యం


మెంటాడ: అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎస్సీ సెల్ సభ్యులు


రాజాం : డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఏపీ షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం ప్రతినిధులు


రాజాం సిటీ : కంచరాంలో అంబేడ్కర్ వర్ధంతిలో పాల్గొన్న ఎస్ఎస్‌డీ యూత్ సభ్యులు

పంట నష్టం అంచనాల్లో అధికారులు

బొబ్బిలి:

నియోజకవర్గంలో మిచాంగ్ తుఫాన్ వర్షాల వలన 22 గ్రామాల్లో 175 ఎకరాల వరి పంటకు నష్టం వాటిల్లినట్టు ప్రాథమికంగా గుర్తించామని వ్యవసాయ శాఖ ఏడీ మజ్జి శ్యాంసుందర్ తెలిపారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ బొబ్బిలి మండలంలో 10 గ్రామాల్లో 63 ఎకరాలు, రామభద్రపురం మండలంలో 18 గ్రామాల్లో 90 ఎకరాలు, బాడంగి మండలంలోని 7 గ్రామాల్లో 12 ఎకరాలు, తెర్లాం మండలంలో 5 గ్రామాల్లో 10 ఎకరాల వరి పంటకు నష్టం వాటిల్లగా తెర్లాంలో 2 ఎకరాల పత్తి పంటకు నష్టం వాటిల్లిందని ఏడీ పేర్కొన్నారు. ఈ నష్టాన్ని ఉన్నతాధికారులకు నివేదించనున్నట్టు చెప్పారు. మరికొన్ని గ్రామాల్లోని నీట మునిగిన వరి పంటను కాపాడుకునేందుకు వ్యవసాయ సహాయకులు ఆయా గ్రామాల్లో రైతులతో మమేకమై సహాయక పనులు చేస్తున్నారన్నారు.

230 ఎకరాల్లో పంట నష్టం

రాజాం : మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో కురిసిన వర్షాలకు పలుచోట్ల వరి పంటకు నష్టం వాటిల్లనుందని వ్యవసాయ శాఖ అధికారులు ప్రాథమిక అంచనాలురూపొందించారు. బుధవారం రాజాం నియోజకవర్గంలో రాజాం, రేగిడి, వంగర, సంతకవిటి మండలాల్లో వ్యవసాయశాఖ అధికారులు, సిబ్బంది క్షేత్ర పరిశీలనలు జరిపినట్టు ఏడీఏ కె.చంద్రరావు వెల్లడించారు. రాజాంలో 92 ఎకరాలు, సంతకవిటిలో 120 ఎకరాలు, రేగిడిలో 15ఎకరాలు, వంగరలో మూడు ఎకరాల్లో వరి పంటకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని ప్రాథమిక సమాచారం ఉందని వివరించారు. మొత్తం 120నుంచి 130ఎకరాల వరి పంటకు నష్టం రానున్నట్టు తెలిపారు. ఈ నష్ట తీవ్రత తగ్గడం, పెరగడం జరిగే అవకాశం ఉందని వెల్లడించారు. ముందస్తుగా రైతులను అప్రమత్తం చేయడంతో నష్టాన్ని తగ్గించగలిగామని వివరించారు.

తెర్లాం: తుఫాన్ ప్రభావంతో కురిసిన వర్షాల కారణంగా మండలంలోని పలు గ్రామాల్లో వరి పంట నీట మునిగింది. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా కోయని వరిచేను నీట ముంపునకు గురికావడంతో పాటు, పక్కకు ఒరిగిపోయింది. వరి కుప్పలు నీట ముంపునకు గురయ్యాయి.


కంచరాం పొలాల్లో నేలకొరిగిన వరి పంటను పరిశీలిస్తున్న ఎ.డి చంద్రరావు

నేలకొరిగిన పంట

రాజాం : మిచాంగ్ తుఫాన్ కారణంగా మంగళవారం రాత్రి నుంచి బుధవారం మధ్యాహ్నం వరకూ ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. దీంతో పలు చోట్ల వరి పంట నేలకొరిగింది. సంతకవిటి, రాజాం మండలాల్లో వరి పంటకు నష్టం వాటిలినట్లు అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. రాజాం ఏడీఏ చంద్రరావు రాజాం, ఆగూరు, కంచరాం, అమరాం తదితర ప్రాంతాల్లో పంట పొలాలను పరిశీలించారు.


తెర్లాంలో తుఫాన్ కారణంగా వీచిన గాలులకు నేలకొరిగిన వరిచేను

పాక్షిక నష్టంతో ఒడ్డెక్కిన మిచాంగ్


బాడంగి మండలంకోడూరులో వరి పంట పొలంలో వరద నీటిని పరిశీలిస్తున్న ఎఓ శిరీష, సిబ్బంది

బాడంగి: మండలంలో మిచాంగ్ తుఫాన్ వల్ల పాక్షిక నష్టం సంభవించినట్టు ఏఓ కె.శిరీష తెలిపారు. తుఫాన్ ప్రభావంతో గత మూడు రోజుల్లో 59.8 మి.మీటర్ల వర్షపాతం నమోదైందని చెప్పారు. మండలంలోని కోడూరు బాడంగి, గొల్లాది తదితర గ్రామాల్లో బుధవారం పర్యటించిన ఆమె పంట నష్టం పరిశీలించారు. రేజేరు ఆర్‌బీకే నుంచి నూర్పిడి చేసిన 50 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఆఫ్‌లైన్ ద్వారా స్థానిక మిల్లుకు తరలించామని తెలిపారు. మండలంలో ఏడు గ్రామాల్లో 12 ఎకరాల్లో వరి పంటకు నష్టం వాటిల్లిందన్నారు.

తడిసి ముద్దయిన వరి


తడిసిన పంటను పరిశీలిస్తున్న ఏఓ కన్నబాబు

వంగర: మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం రాత్రి నుంచి బుధవారం వరకు కురిసిన వర్షాలకు వరిపంట తడిసి ముద్దయింది.మండలంలోని అన్ని గ్రామాల్లో ఇప్పటికే పంటను కోత చేయడంతో కుప్పలుగా వేశారు. మద్దివలస, ఎం.సీతారాంపురం, శివ్వాం, రుషింగి, తలగాం, మరువాడ, కింజంగి, సీతాదేవిపురం, బాగెంపేట తదితర గ్రామాల్లో కొంత మేర పంట కోత అనంతరం తడిసి పంట పొలాల్లో ఉంది. అలాగే చాలా గ్రామాల్లో కోత చేసిన పంటను రైతులు కుప్పలుగా వేశారు. పెసర, మినుము మొక్కలు వర్షం నీటిలో ఉన్నా యి. ఏఓ కన్నబాబు పంట పొలాలను పరిశీలించారు.

వరి పంటను భద్రపరుస్తున్న రైతులు

రేగిడి : తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు వరి పంట పాడవ్వకుండా రైతులు అప్రమత్తం అయ్యారు. పంట పొలాల్లోని వరి కుప్పలకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు పడుతున్నారు. అంబఖండి, ఉంగరాడ, చాటాయివలస, ఉప్పర్నాయుడువలస, ఉనుకూరు, కాగితాపల్లి తదితర గ్రామాల్లోని పంట పొలాల్లో వర్షం నీటిని దిగువ ప్రాంతాలకు రైతులు తరలించారు.


అంబఖండి గ్రామంలో వర్షం బారిన పడకుండా కాపాడుకున్న వరి కుప్పలు

పంట నష్టం పరిశీలన


రాజాం మండలం పొగిరిలో పంట పొలాలు పరిశీలిస్తున్న ఏఓ రేణుకాసాయి తదితరులు

రాజాం సిటీ : మిచాంగ్ తుఫాన్ కారణంగా కురిసిన వర్షాలకు రాజాం మండలంలో నందబలగ, లక్ష్మీపురం, పొగిరి, మారేడుబాక, కొత్తవలస, బొద్దాం, పెనుబాక తదితర గ్రామాల్లో వరి, మొక్కజొన్న పంటలకు నష్టం ఏర్పడింది. ఈ పంటలను రాజాం వ్యవసాయ శాఖ అధికారిణి ఎ.రేణుకాసాయితో పాటు ఆయా గ్రామాల విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్‌లు బుధవారం పరిశీలించారు.

నీట మునిగిన వరి పంట

సంతకవిటి: తుఫాన్ ప్రభావంతో మంగళవారం రాత్రి నుంచి బుధవారం మధ్యాహ్నం వరకు కురిసిన వర్షానికి కోసి ఉంచిన వరి పనలు దాదాపు తడిచి ముద్దయ్యాయి. బుధవారం ఏఓ పైల నవీన్ గ్రామాలలో పర్యటించి నీట మునిగిన పంటలను పరిశీలించారు.


వాల్తేరులో తడిచిన వరి పంటను పరిశీలిస్తున్న ఏఓ నవీన్

అధికారులు అప్రమత్తం


రామభద్రపురంలో నేల మట్టమైన వరి పంటను పరిశీలిస్తున్న తహసీల్దార్ సులోచనరాణి

రామభద్రపురం: అల్పపీడనం ప్రభావంతో మండలంలోని రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పల్లపు భూముల్లో సాగు చేసిన వరి, మొక్కజొన్న పాటు కూరగాయ పంటలు నీట మునిగాయి. పల్లపు భూములు వర్షపు నీటితో చెరువులును తలపించాయి. వరి, మొక్కజొన్న, కూరగాయ పంటలు పూర్తిగా దెబ్బతిని రైతు నష్టాల బారిన పడ్డారు. అప్రమత్తమైన తహసీల్దార్ ఎ.సులోచనరాణి, ఏఓ వెంకటయ్యలు పంట పొలాలను సందర్శించి రైతులకు పంటల రక్షణపై అవగాహన కల్పించారు.

పంచగవ్య తయారీపై రైతులు దృష్టి సారించాలి

తెర్లాం: ప్రకృతి వ్యవసాయంలో భాగంగా రైతులు సాగు చేస్తున్న కూరగాయలు, మామిడి తోటల్లో పూత, పిందె దశలో ఎటువంటి లోపాలు లేకుండా ఉండేందుకు పంచగవ్య ఎంతగానో దోహదపడుతుందని, దీని తయారీపై రైతులు ప్రత్యేక దృష్టి సారించాలని ప్రకృతి వ్యవసాయం పూనువలస క్లస్టర్ మండల యాంకర్ ఆర్నేపల్లి సింహాద్రినాయుడు అన్నారు. మండలంలోని నందిగాం గ్రామంలో పంచగవ్య తయారీపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి తక్కువ ఖర్చుతో పంచగవ్య ద్రావణాన్ని తయారు చేసుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో పీఆర్‌పీ దమయంతి తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడలను ప్రోత్సహించడమే లక్ష్యం


సచివాలయాల వారీగా కిట్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

బాడంగి: ఆడుదాం ఆంధ్రా పేరిట త్వరలో ప్రారంభం కానున్న పోటీలతో గ్రామీణ క్రీడలను ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ భోగి గౌరి, జెడ్పీటీసీ పెద్దింటి రామారావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ఆంజనేయులు అధ్యక్షతన బుధవారం వారు క్రీడా కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలతో ఆరోగ్యం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో మండల జేసీఎస్ కన్వీనర్ మరిపి శంకరరావు, ఎంఈఓ రాజేశ్వరి, పంచాయతీ విస్తరణాధికారి సూర్యనారాయణ, సిబ్బంది, కార్యదర్శులు పాల్గొన్నారు.

వర్షంలోనూ ఆగని రేషన్ పంపిణీ


మెంటాడలో జోరువానలో సైతం రేషన్ పంపిణీ

మెంటాడ: జోరుగా వాన పడుతున్నా మండల కేంద్రంలోని బుధవారం రేషన్ పంపిణీ ఆగలేదు. ప్రతీ ఇంటికి రేషన్‌ను అందించాలనే జగనన్న సంకల్పానికి ధీటుగా పంపిణీ చోటు చేసుకుంది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో రేషన్ ఎంతో పారదర్శకంగా అందించడం జరుగుతుందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

● జగనే మళ్లీ సీఎం కావాలి


బొబ్బిలి: కోమటిపల్లిలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ శంబంగి లక్ష్మి తదితరులు


తెర్లాం: పెరుమాళి సచివాలయంలో పథకాల డిజిటల్ బోర్డును ఆవిష్కరిస్తున్న మండల అధికారులు, నాయకులు


రామభద్రపురం: సోంపురం సచివాలయం వద్ద సంక్షేమ బోర్డు ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ అప్పికొండ సరస్వతి, అధికారులు


సంతకవిటి: మండాకురిటి గ్రామంలో ప్రభుత్వ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న సర్పంచ్ జ్యోతీశ్వరరావు తదితరులు

రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని పలువురు ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం పలుచోట్ల బుధవారం నిర్వహించారు. గడిచిన నాలుగున్నరేళ్లలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియజేశారు. ఆయా కార్యక్రమాల్లో వైఎస్సార్‌సీపీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్